క్లుప్తంగా

బీజేపీలో చేరిన పద్మశాలీ సంఘం జాతీయ కార్యదర్శి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిషన్ రెడ్డి

కోరుట్ల: పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం జాతీయ కార్యదర్శి సంకు సుధాకర్ సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు మోరపెల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సుకుమార్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం


మినీబస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

మెట్‌పల్లిరూరల్: వుయ్యాల సుకుమార్ చారిటబుల్ ట్రస్ట్, సుమన్ యూత్ సేవలు అభినందనీయమని సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వేంపేటలో సుకుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ బస్‌షెల్టర్లను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో రెండు చోట్ల ఏర్పాటు చేసిన ఈ మినీ బస్‌షెల్టర్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేపడుతూ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ పనులకు భూమిపూజ

కథలాపూర్: మండలంలోని పోతారంలో మహాలక్ష్మీ, ఐదు చేతుల పోచమ్మ, నల్ల పోచమ్మ, సారగమ్మ, బంగారు పోచమ్మ, తాతమ్మ గుడి ఆలయాల పనులకు సోమవారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. గ్రామస్తులు ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మపురి జలేందర్, ఉపసర్పంచ్ పాలెపు లత, కులసంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

బతుకమ్మ సంస్కృతిని ప్రపంచానికి చాటాలి


కోలలు పంపిణీ చేస్తున్న అశోక్

మల్లాపూర్: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటేలా బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు, వీవీరావుపేట గల్ఫ్ జేఏసీ అధ్యక్షుడు పెనుకుల అశోక్ అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పేటలో మహిళలు, చిన్నారులకు బతుకమ్మ కోలలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెనుకుల గౌతమి, బొంతల నవ్య, భవిత, కావ్య పాల్గొన్నారు.

గుమ్లాపూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ


బతుకమ్మలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

కోరుట్ల రూరల్: మండలంలోని గుమ్లాపూర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను తీరొక్కపూలతో పేర్చి గౌరమ్మను పెట్టి ఆటా, పాటలతో ఊరేగింపుగా తీసుకవెళ్లి గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి అమ్మాయి, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

రాయికల్: జగిత్యాల అసెంబ్లీ టీ–టీడీపీ సీటు కేటాయించాలని కోరుతూ రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన నిజామాబాద్ పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదర్శి సోమ నారాయణరెడ్డి మంగళవారం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. 1982 నుంచి పార్టీకి సేవలందిస్తున్నానని, తనకు అవకాశం కల్పించాలని కోరారు.


కోరుట్లలో విజయదశమి వేడుకలు


దుబ్బరాజన్న ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు


లక్ష్మీపూర్‌లో నృసింహస్వామి ఊరేగింపు


మల్లాపూర్‌లో మహిషాసుర వధ

ఘనంగా దసరా వేడుకలు



కోరుట్ల, కోరుట్ల రూరల్/కొండగట్టు/మల్లాపూర్/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/పెగడపల్లి/కొండగట్టు/ధర్మపురి: దసరా ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. ప్రజలు ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, శమీ పూజలు నిర్వహించారు. సాయంత్రం జమ్మి కొమ్మలతో దేవతమూర్తులను ఊరేగింపుగా తీసుకవెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, జంబి ఆకులను తమ బందువులకు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పట్టణంతో పాటు పలు గ్రామాల్లో మహిసాసుర వధ నిర్వహించారు. దసరా సందర్భంగా తమ వాహనాలకు పూజలు చేయించారు.


పారండ్ల భీమేశ్వరస్వామి దేవాలయం వద్ద దసరా వేడుకల్లో జమ్మిచెట్టు వద్ద పూజలు


జగిత్యాల పట్టణంలో మహిషాసుర మర్దిని..


భూషణరావుపేటలో శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపు


పెగడపల్లిలో దుర్గాదేవి శోభాయాత్ర


సారంగాపూర్‌లో అమ్మవారి నిమజ్జనం

ఘనంగా సాయిబాబా పుణ్యతిథి వేడుకలు


మెట్‌పల్లి సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు


కోరుట్లలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కోరుట్ల/మెట్‌పల్లి: పట్టణ శివారులోని సాయిబాబా ఆలయం, యెఖీన్‌పూర్ సాయిబాబా ఆలయం, మెట్‌పల్లి పట్టణంలోని సాయిబాబా ఆలయాల్లో మంగళవారం పుణ్యతిథి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు–సరోజన దంపతులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు సాయి నాథుని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, అన్నం అనిల్, ఏఎంసీ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి వీడీసీ సభ్యులు,మెట్‌పల్లి ఆలయ కమిటీ సభ్యులు సత్య సాయి సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి మరింత రక్ష..

- ఇంటింటా ఎన్‌సీడీ సర్వే
- ప్రతి మహిళా ఆరోగ్య సమాచారం సేకరణ


శిక్షణ ఇస్తున్న వైద్యులు

రాయికల్: మహిళల ఆరోగ్యానికి మరింత రక్షణ ఇచ్చేలా వైద్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. మహిళల ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం సేకరించి అవసరమైన వారిని ఆస్పత్రికి తరలించేలా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికీ తిరుగుతూ వివరాలను సేకరిస్తున్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు ఎన్‌సీడీ కార్యక్రమంలో సర్వే చేసి కేవలం మధుమేహం, రక్తపోటు వివరాలు మాత్రమే సేకరించారు. ప్రస్తుతం సమగ్ర సర్వే చేసి గర్భాశయం, నోటిక్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లను గుర్తించనున్నారు. 30 ఏళ్ల వయస్సు పైబడిన వారిని విజువల్ ఇన్స్పెక్షన్ విత్ అచెటిక్ యాసిడ్ లాంటి పరీక్షలు, గర్భాశయ క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేపట్టనున్నారు. గ్రామీణ మహిళలు కుటుంబ, ఆర్థిక కారణాలతో తమలో వచ్చే సమస్యలకు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు రాకపోవడంతో వ్యాధి ముదిరి మరణాలు సంభవిస్తున్నాయి. కొంతవరకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడనున్నాయి. జిల్లాలోని 17 పీహెచ్‌సీలు, 5 అర్బన్ పీహెచ్‌సీల పరిధిలో 30 ఏళ్ల పైబడిన వారు 5,27,128 మందికి పరీక్షలు చేయనున్నారు.

సేకరించే అంశాలివే..

ఒక ఆరోగ్య కార్యకర్త ప్రతిరోజు కనీసం 30 మంది మహిళలను పరీక్షించేలా శిక్షణ ఇచ్చారు. వారానికి నాలుగు రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన సర్వే పత్రాల ఆధారంగా మహిళలు ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేయనున్నారు. అనుమానితులుంటే వారి వివరాలను కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. సమాదానాలను బట్టి వచ్చే స్కోరు 3–4 సంఖ్య వస్తే అనుమానితులుగా భావించి వీఐఏ నిర్ధారణ పరీక్షలు చేస్తారు. ఇందులో ప్రాథమికంగా క్యాన్సర్ అని తేలితే ఆయా ప్రాథమిక కేంద్రాలకు, అక్కడి నుంచి ఇతర పెద్దాస్పత్రులకు తరలించి నిర్ధారణ పరీక్షలు చేయనున్నారు.

సమాచారం

పీహెచ్‌సీలు : 17
యూపీహెచ్‌సీలు : 5
సబ్‌సెంటర్లు : 151
బస్తీ దవాఖానాలు : 4
జిల్లాలో 30 ఏళ్లు దాటిన వారు : 5,27,128


ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన నానోగ్రఫీ మిషన్

ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తాం



ఎన్‌సీడీ సర్వేలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి సమగ్ర సర్వే చేపడతారు. ఇప్పటికే మహిళా సిబ్బందికి ఈ కార్యక్రమంపై శిక్షణ ఇచ్చాం. వారికి ఇచ్చిన ప్రశ్నావళి ఆధారంగా వివరాలు సేకరిస్తారు. మహిళల ఆరోగ్య సమాచారం పూర్తిస్థాయిలో చేపట్టేందుకు అంతేకాకుండా వారి ఆరోగ్య రక్షణకు ఈ సర్వే ఎంతో దోహదపడుతుంది.
– శ్రీనివాస్, డెప్యూటీ డీఎంహెచ్‌వో

ఘనంగా దుర్గాదేవి నిమజ్జనం


దుర్గమ్మ నిమజ్జనంలో పోతరాజుల విన్యాసాలు

ధర్మపురి: దుర్గాదేవి నిమజ్జన వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నవదుర్గ యూత్ వారి ఆధ్వర్యంలో స్థానిక న్యూ టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పట్టణ పురవీదుల గుండా డీజే సౌండులతో గొప్ప ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరిలో నిమజ్జనం చేశారు. వందలాది మంది భవానీ భక్తులు పాల్గొన్నారు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం నర్సింహుల పల్లె శివారు గ్రామంలో ఇందిరానగర్‌లో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతంపవార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరాగనగర్‌లో ఆదివారం రాత్రి ఒంటిగంట సమయంలో బతుకమ్మల వద్ద డీజే పెట్టుకుని నృత్యాలు చేస్తుండగా, అటువైపు పెట్రోలింగ్ వెళ్లిన బీర్‌పూర్ ఏఎస్సై రవీందర్ సమయం ఎక్కువైంది, డీజేలు బంద్ చేయాలని సూచించారు. దీనికి అక్కడ ఉన్న రాజ్‌కుమార్, నాగరాజ్‌లతో పాటు మరికొంత మంది ఏఎస్సైపై దురుసుగా ప్రవర్తిస్తూ, పోలీసుల విధులను ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించారు. ఏఎస్సై ఫిర్యాదు మేరకు రాజ్‌కుమార్, నాగరాజ్, మరికొంత మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోపులాపూర్‌లో ఇరు వర్గాల మధ్య గొడవ

బుగ్గారం: మండలంలోని గోపులాపూర్‌కు పక్క గ్రామం నుండి ఓ వ్యక్తి రావడంతో ఇరువర్గాల మధ్య గొడవలకు దారి తీసింది. దీంతో ఇరువర్గాల వారు కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించగా, గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. గోపులాపూర్‌లో మంగళవారం సాయంత్రం సిరికొండ నుంచి ఒక వ్యక్తి రాగా, కొందరు గిట్టని వారు అతనిపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నించగా ఇరువర్గాల మధ్య ఘర్షణ పెరిగింది. విషయం తెలిసిన వెంటన ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి గొడవలను సద్దు మణిగేలా చేసారు. దాడుల్లో కొందరికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది.

ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న నాయీ బ్రాహ్మణ నాయకులు

మేడిపల్లి: భీమారం మండలంలోని ఈదుల లింగంపేటలో సర్పంచ్ వంగ వెంకటేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ పీటీసీ మకిలి దాసు, కృష్ణ పాల్గొన్నారు. దొంతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కంచి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుల మద్దతు

రానున్న ఎన్నికల్లో మేడిపల్లి గ్రామ నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులుబీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ